Telugu

# The Spoken Word

by

WILLIAM MARRION BRANHAM

# ఆ యెజెబెలను స్త్రీ

# (THAT WOMAN JEZEBEL)

# గద్దింపు

# (THE REBUKE)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

# ఆ యెజెబెలను స్త్రీ
## (THAT WOMAN JEZEBEL)

# గద్దింపు
## (THE REBUKE)

**ప్రకటన 2:20** "అయినను నీ మీద తప్పు ఒకటి నేను మోపవలసి యున్నది. ఏమనగా తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీవుండ నిచ్చుచున్నావు. జారత్వము చేయుటకును, విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినుటకు అది నా దాసులకు బోధించుచు వారిని మోసపరచు చున్నది."

ఇపుడు ఈ వచనముతో పాటుగా 23. వ, వచనమును కూడా మీరు గమనించవలెనని కోరుచున్నాను. మీ దృష్టికి తీసికొని రావలెనని నేను ప్రయత్నించు చున్న ఆ గొప్ప సత్యము యొక్క రుజువును గమనించండి. "దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందువలన అంతరింద్రియములను, హృదయములను పరీక్షించువాడను నేనే అని సంఘములన్నియూ తెలిసికొనును." వాస్తవంగా సంఘములు రెండే ఉన్నవని నేను మీతో చెప్పుచుందును. ప్రతి కాలములోను ఆత్మ ఆ రెండింటితోను మాట్లాడు చున్నాడు. వారిరువురు ఒక్కటే అన్నట్లున్నది. సంఘములు ఉన్నట్లు ఇక్కడ తేటగా చెప్పబడినది. ఆ సంఘములలో కొన్నింటికి ఆయన ఎవరో కూడా అసలు తెలియదని ఇక్కడ తేటగా చెప్పబడినది. అంతరింద్రియములను, హృదయములను పరిశీలించు వాడు ఆయనే. దానిని ఆయన వారికి రుజువు చేయబోవు చున్నాడు. ఈ సత్యమును ఎరుగని ఆ సంఘములు ఏమిటి? అది ఒక అబద్ధపు ద్రాక్షావల్లి గుంపు. ఎందుకనగా తీర్పు నిశ్చయంగా దేవుని యొక్క ఇంటి యొద్ద ప్రారంభమగునని నిజ విశ్వాసులకు

తప్పకుండా తెలియును. అందువలన వారికి దైవ భయమున్నది. వారు తీర్పు తీర్చబడకుండునట్లుగా తమ్మును తాము విమర్శించు కొనిరి.

వారు అబద్ధ ద్రాక్షావల్లికి చెంది యుండినా గాని దేవుడు ఈ సంఘములను నా సంఘములని ఎందుకు చెప్పుకొనెను? వారు క్రైస్తవులు. అదే ఇందులోని సత్యము. కాని వారు ఆత్మ సంబంధముగా క్రైస్తవులు కారు. వారు శరీరరీత్యా క్రైస్తవులు. వారు ఫలితము లేకుండా ఆయన నామమును ధరించి యున్నారు. మార్కు 7:7. "వారు మానవులు కల్పించిన పద్ధతులు దేవోప దేశములని బోధించుచూ నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు." కాని వారు నిశ్చయంగా క్రైస్తవులు కాక మరెవరు? మహమ్మదీయుడు మహమ్మదీయుడే. దాని ప్రకారము జీవించినా జీవించక పోయినా అది అతని మతము. ఎందుకనగా ఖురాన్ బోధించు దానిని అతడు ఒప్పుకొను చున్నాడు. అదే రీతిగా యేసు దేవుని కుమారుడనియు, కన్యకకు జన్మించెననియు, సిలువ వేయబడి, మృతి పొంది, తిరిగి లేచెననియు, ఆయన మానవులకు రక్షకుడనియు ఒప్పుకొనినంత కాలము ఒక క్రైస్తవుడు క్రైస్తవుడు గానే యుండును. (వాస్తవమునకు లవొదికయ సంఘ కాలములో కొందరుందురు. వారు తమ్మును తాము క్రైస్తవులమని పిలుచుకొందురు. ఎందుకనగా వారు యేసు యొక్క చక్కని గుణ లక్షణములను మెచ్చుకొందురు. అయితే వారాయన యొక్క దైవత్వమును నిరాకరించు హక్కును కలిగి యుందురు. ఇప్పటికే క్రైస్తవ శాస్త్రజ్ఞులు ఆలాగు చేసి యున్నారు. సంఘ సువార్తను బోధించు చున్నవారు కోకల్లలులగా యున్నారు) అతడు ఒక నామకార్థ క్రైస్తవుడు. సంఘమునకు చెంది యుండును. కాని అతడు ఒక నిజమగు, ఆత్మ నింపుదల గల క్రైస్తవుడు కాడు. క్రీస్తు యొక్క శరీరములోనికి బాప్తిస్మము పొందిన వాడే అటువంటి క్రైస్తవుడు. అట్టివాడే ఆయనలో సభ్యుడగును. కాని ఏది ఏమయినా గాని గోధుమలతో పాటుగా గురుగులు పెరుగుట దేవుని యొక్క చిత్తమై యున్నది. అవి పెరికివేయ బడవు. అది దేవుని యొక్క ఆజ్ఞయై యున్నది. అవి పోగు చేయబడి, కట్టలు కట్టబడు దినము వచ్చుచున్నది. అవి కాల్చివేయబడును. కాని ఇంకను ఆ దినము రాలేదు.

కాబట్టి ఆత్మ ఈ మిశ్రిత గుంపుతో మాట్లాడుచున్నది. ఒక వైపు ఆయన పొగడు చున్నాడు. మరియొక వైపు ఆయన గద్దించు చున్నాడు. ఏది సరియో ఆయన నిజ విశ్వాసితో చెప్పుచున్నాడు. ప్రభువు యెదుట నిలువబడి నీతిమంతునిగా తీర్చబడవలెనన్నచో కారు ద్రాక్షావల్లి ఏమి చేయవలెనో ఆయన చెప్పి హెచ్చరించు చున్నాడు.

# ఆ యెజెబెలను స్త్రీ

పాపము వలన వచ్చు శాపమును అపోస్తలుడగు యాకోబు మనకు చూపించి యున్నాడు. యాకోబు 1:14–15. "ప్రతివాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును." సంఘ కాలములలో జరుగుచున్న దాని యొక్క ఖచ్చితమగు దృశ్యమది. పాపము మొదట భావనలోనే ప్రారంభమగును. కావున సంఘమునకు మరణము సామాన్యముగానే ప్రారంభ మయినది. అవి నీకొలాయితుల క్రియలు. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. క్రియల నుండి అది ఒక బోధకు మారినది. బోధ నుండి అది ఒక రాజ్యాధికారమును సంక్రమింప చేసికొని అన్యత్వమును పరిచయము చేసినది. ఈ కాలములో అది తన స్వంత ప్రవక్త్రిని (బోధకురాలిని) తయారు చేసికొని, ఇంకా ముందుకు అది పయనించు చున్నది. చివరకు అది అగ్నిగుండము లోనికి వెళ్ళును. దాని యొక్క అంతము అదియే. అదియే రెండవ మరణము.

ఆ నాలుగవ కాలమునకు విరోధముగా దేవుని యొక్క పూర్తి కేకను వినండి. ఆయన ఈ ప్రవక్త్రినియగు యెజెబెలును నిందించు చున్నాడు. ఆమెను ఆ విధంగా ఎందుకు ఆయన నిందించు చున్నాడో ఖచ్చితంగా తెలిసికోవలెనన్నచో, ఆమె యొక్క చరిత్రను బైబిలులో మనము చూడవలసి యున్నాము. ఆ వెనుక ఆమె ఏమి చేసినదో మనము కనుగొనిన యెడల ఈ సమయములో ఏమి జరుగునో చూడ గలము.

మొదటిగాను, ప్రాముఖ్యము గాను మనము యెజెబెలును గూర్చి తెలిసికొన వలసినది ఏమనగా ఆమె అబ్రహాము యొక్క కుమార్తె కాదు. ఇశ్రాయేలు వారి గోత్రములకు ఆమె చేరినది కాదు లేదా మోయాబీయురాలగు రూతు వలె ఆమె ఆత్మ సంబంధమగు హక్కును పొందినది కాదు. అలాగున ఆమె చేరి యుండవలెను. ఈ స్త్రీ, సీదోను రాజగు ఎత్బయలు కుమార్తె. (I రాజులు 16:31) అతడు అష్టార్తె దేవతకు యాజకుడు. తనకు ముందున్న వానిని చంపి ఇతడు సింహాసనమును సంపాదించెను. ఆ ముందుండి చంపబడిన వాడు ఫిలిస్. కాబట్టి ఆమె ఒక హంతకుని కుమార్తెయని మొదట మనము గమనించవలెను. (ఇది నిశ్చయముగా కయీనును మనకు జ్ఞాపకము చేయును) ఆమె ఇశ్రాయేలులో ఏలుబడి చేసిన విధానము ఆత్మ సంబంధమగు మార్గము కాదు. అన్యుల ప్రవేశము కొరకు దేవుడు నిర్ణయించిన విధానములో ఈమె రాలేదు. కాని ఆమె ఆహాబును పెండ్లి చేసికొనుట ద్వారా ప్రవేశించెను. ఇశ్రాయేలు యొక్క పది గోత్రములకు అతడు రాజు. ఈ వివాహము ఆత్మ సంబంధమైనది కాదని మనకు తెలియును. అది రాజకీయమైనది. విగ్రహారాధనలో మునిగి పోయిన ఈ స్త్రీ, ఒకే నిజ దేవుని ఆరాధించ వలెనను కోరికను కూడా కలిగి యుండలేదు. పైగా ఆమె ఇశ్రాయేలీయులను ప్రభువు నుండి త్రిప్పి వేయుటకు సకల విధములుగా ప్రయత్నించినది. ఇంతకు ముందే ఇశ్రాయేలునకు (పది గోత్రములు) బంగారు దూడలను ఆరాధించుట ఏమిటో తెలియును. కాని ఇంకా వారు విగ్రహారాధనకు అమ్ముడు పోలేదు. దేవునిని వారు ఆరాధించుచునే యున్నారు. మోషే యొక్క ధర్మ శాస్త్రమును వారు నెరవేర్చు చుండిరి. కాని ఆహాబు యెజెబెలును పెండ్లి చేసికొనిన సమయము నుండి భయంకరమగు రీతిగా విగ్రహారాధన ఎక్కువై పోయినది. ఈ స్త్రీ ఒక యజకురాలిగా దేవాలయములలో పీఠము వేయసాగినది. ఆమె అష్టార్తెకు, బయలుకు (వీనస్ మరియు సూర్యదేవుడు) దేవాలయములను నిర్మించినది. ఇశ్రాయేలు యొక్క పరిస్థితి చాలా క్లిష్టదశకు చేరుకొనినది.

దీనిని మనస్సులో ఉంచుకొని, దేవుని యొక్క ఆత్మ ఈ తుయతైర కాలములో దేనిని నియమించుచున్నదో చూచెదము. ఇక్కడ గమనించండి.

అహాబు యెజెబెలును పెండ్లి చేసికొనెను. ఒక రాజకీయ ఎత్తుగడగా అతడు దీనిని చేసెను. తన రాజ్యమును బలపరచుకొనుటకును, దానిని సురక్షితముగా ఉంచుకొనుటకును దీనిని చేసెను. సంఘము కూడా అక్షరాలా అదే విధంగా చేసినది. అది కాన్‌స్టాన్‌టైన్ ఆధ్వర్యములో పెండ్లి చేసికొనినది. వారిరువురు రాజకీయ కారణముల కొరకు ఏకీభవించిరి. దానికి వారు ఆత్మీయ పేరును పెట్టిరను కొనండి. కాన్‌స్టాన్‌టైన్ క్రైస్తవుడని ఎవరూ నన్ను ఒప్పించజాలరు. అతడు అన్యుడు. కాని ఒక క్రైస్తవుని వలె కనబడి మోసము చేసెను. సైనికుల డాళ్ళ పైన అతడు తెల్లని సిలువలను వేయించెను. కొలంబస్ యోధుల యొక్క మూల కారకుడు ఇతడే. పరిశుద్ధ సోఫియా యొక్క శిఖరము మీద ఒక సిలువ నుంచెను. ఆ విధముగా అతడు ఒక ఆచారమును ప్రారంభించెను.

అందరినీ కలుప వలెనను అభిప్రాయము కాన్‌స్టాన్‌టైనుదే. అన్యులను; నామకార్థ క్రైస్తవులను, నిజ క్రైస్తవులను అతడు ఏకము చేసెను. అతడు అందులో సఫలీకృతుడయినట్లుగానే కొంతకాలము కనిపించెను. ఎందుకనగా నిజ విశ్వాసులు వచ్చి వాక్యము నుండి తొలగిపోయిన వారిని తిరిగి తీసికొని రావచ్చునేమోనని చూడ సాగిరి. కాని సత్యము లోనికి వారిని తీసికొని వచ్చు అవకాశము ఇందులో లేదని గ్రహించిరి. కావున వారు బలవంతముగా రాజకీయ విభాగము నుండి తొలగించబడిరి. వారిని మత విచ్ఛేదకులని వీరు పిలువసాగిరి. వారిని హింసించ సాగిరి.

ఇక్కడ ఒక సంగతి నేను చెప్పెదను. ఇపుడు కూడా అదే సంగతి జరుగు చున్నది. జనులందరూ ఒక స్థలమునకు ఆయత్తమగుచున్నారు. అందరికీ సరిపడు బైబిలును వారు వ్రాయుచున్నారు. యూదులకు, కాతలిక్కులకు, ప్రొటస్టెంటులకు అది సరిపోవును. వారికి వారి స్వంత నైసియన్ ఆలోచన సభ యున్నది. కాని వారు దానిని ఎక్కుమినికల్ ఆలోచన సభ అనుచున్నారు. ఈ సంస్థలన్నియూ కలిసి ఎవరి మీద పోరాడు చున్నవో ఎరుగుదురా? వారు నిజమగు పెంతెకోస్తు వారిపై పోరాడిరి. పెంతెకోస్తు అను సంస్థను గూర్చి నేను చెప్పుట లేదు. నిజమగు పెంతెకోస్తు వారిని దృష్టిలో యుంచుకొని నేను దీనిని చెప్పుచున్నాను. ఎందుకనగా

వారు పరిశుద్ధాత్మతో నింపబడిరి. వారి మధ్య సూచక క్రియలు, వరములు యున్నవి, ఎందుకనగా వారు సత్యములో నడచిన వారు.

రాజకీయ కారణములను బట్టి ఆహాబు యెజెబెలును పెండ్లి చేసికొని తన జన్మ హక్కును అమ్ముకొనెను. నీవు ఒక సంస్థలో చేరినచో నీ జన్మ హక్కును అమ్ముకొనవలెను. సోదరుడా, నీవు దీనిని నమ్మవచ్చును లేదా నమ్మక పోవచ్చును. బయటకు వచ్చి మరల అందులోనికి వెళ్ళిన ప్రతి ప్రొటస్టెంటు గుంపు కూడా తన జన్మ హక్కును అమ్ముకొన్నదని మరువరాదు. నీవు నీ జన్మహక్కును అమ్ముకొన్నపుడు ఏశావు వలె యుందువు – నీవు పశ్చాత్తాప పడి ఏడ్వ వచ్చును. ఏదేదో చేయ వచ్చును. కాని ఏమీ ప్రయోజనము ఉండదు. నీవు చేయకలిగినది ఒకే ఒకటున్నది. అదే మనగా, దానిలో నుండి బయటకు రమ్ము. నా జనులారా, దాని పాపములలో పాలి భాగస్థులు కావద్దు. ఈ విషయములో నేను చెప్పినది సరి కాని యెడల ఈ నా ఒక్క ప్రశ్నకు జవాబు ఇయ్యుడి. జీవించియున్న వారెవ్వరైనా నాకిది చెప్పవచ్చును. ఏ సంఘమయినా లేదా దేవుని యొక్క ఏ ఉద్యమమైనా ఉజ్జీవమును పొంది బయటకు వచ్చిన తరువాత మరల సంస్థగా మారినచో, లేదా శాఖగా మారినచో బ్రదికి యుండునా? మీ చరిత్రలు చదవండి ఒక్కదానిని – కనీసము ఒక్క దానిని కూడా మీరు కనుగొనజాలరు.

అది ఇశ్రాయేలుకు అది అర్ధరాత్రి ఘడియ. ఆమె లోకముతో కలిసి పోయినది. ఆత్మ సంబంధమగు దానిని విడిచిపెట్టినది. రాజకీయము కొరకు దీనిని చేసెను. అది అర్ధరాత్రి ఘడియ. నైసియా యొద్ధ సంఘము కూడా, దానిని చేసెను. ఇది అర్ధ రాత్రి ఘడియ. ఎందుకనగా సంఘములన్నియూ ఒకటిగా సమకూడు చున్నవి.

ఆహాబు యెజెబెలును వివాహము చేసికొనెను. రాజ్యము యొక్క డబ్బును తీసికొని రెండు గొప్ప ఆరాధనా స్థలములను అష్తార్తే మరియు బయలునకు కట్టునట్లు ఆమెకతడు అనుమతిని ఇచ్చెను. ఇశ్రాయేలీయులందరు వచ్చి ఆరాధనా కార్యక్రమము నిర్వహించ కలిగినంత పెద్ద ఆలయమును బయలునకు కట్టించెను. కాన్స్టాన్టైన్ మరియు సంఘము పెండ్లి చేసికొనినపుడు అతడు సంఘమునకు భవనములను ఇచ్చెను. బలిపీఠములను, ప్రతిమలను ఏర్పరచెను. అప్పటికే రూపు దిద్దుకొనుచున్న ఆచారాధిపత్యమునకు జీవము పోసెను.

రాజ్యము యొక్క అధికారమును యెజెబెలు చిక్కించుకొనెను. ఆమె తన మతమును బలవంతముగా జనుల మీాద రుద్దెను. దేవుని యొక్క ప్రవక్తలను మరియు యాజకులను చంపెను. పరిస్థితి చాలా విషమించెను. ఆ దినపు వర్తమానికుడగు ఏలీయా, తానొక్కడినే మిగిలియున్నానని తలంచెను. కాని బయలునకు మోకాళ్ళూనని దేవుని యొక్క ప్రవక్తలు ఇంకనూ 7000 మంది యున్నారు. బాప్టిస్టు, మెతడిస్టు, ప్రెస్బిటేరియను మొదలగు శాఖల మధ్య నుండి బయటకు వచ్చి దేవుని వైపు తిరుగు వారున్నారు. నేను ఎన్నడునూ జనులకు వ్యతిరేకిని కానని మీారు తెలిసికొనవలెనని కోరుచున్నాను. శాఖ – ఆ సంస్థ యొక్క క్రమమునకు నేను విరోధిని. దానికి నేను వ్యతిరేకిని కావలసి యున్నాను. ఎందుకనగా దానిని దేవుడు ద్వేషించు చున్నాడు.

ఇక్కడ ఒక నిమిషము ఇపుడు మనము ఆగుదుము. తుయతైరలోని ఆరాధన గూర్చి చెప్పుకొన్న దానిని తిరిగి ఆలోచించుదము. వారు చక్రవర్తితో పాటుగా అపొల్లోను ఆరాధించిరని నేను చెప్పియున్నాను. (అతడు సూర్య దేవుడు) ఈ అపొల్లో కీడును తప్పించు వానిగా పిలువబడెను. అతడు జనుల నుండి కీడును దూరము చేయుననిరి. అతడు వారిని దీవించి, వారి పట్ల మంచి దేవునిగా యుండినట్లు భావించిరి. జనులకు ఇతడు ఉపదేశించునని భావించిరి. ఆరాధన, ఆలయ కృత్యములు, దేవతా కార్యములు, బలులు, జనన మరణములు గూర్చి అతడు వివరించెను. దీనిని అతడు ఒక ప్రవక్త్రిని ద్వారా చేయుచుండెను. ఆ స్త్రీ మూడు కాళ్ళ కుర్చీలో కూర్చొని ధ్యానములో యుండెడిది. దానిని మీారు చూచారా? ఇక్కడ యెజెబెలు అను ప్రవక్త్రినిని గూర్చి చెప్పబడినది. ఆమె జనులకు ఉపదేశించు చున్నది. ఆమె యొక్క బోధ ఏమనగా దేవుని దాసులను వంచించి వారు జారత్వము చేయునట్లుగా ప్రోత్సహించుటయే. జారత్వమనగా విగ్రహారాధన. దాని యొక్క ఆత్మ సంబంధమగు అర్ధము అదే. అది ఒక అవాంఛనీయ ఐక్యత. అహాబు యొక్క ఐక్యత మరియు కాన్‌స్టాన్‌టైన్ యొక్క ఐక్యత రెండునూ చట్ట విరుద్ధమైనవే. ఇద్దరును ఆత్మ సంబంధమగు జారత్వము జరిగించిరి. ప్రతి వ్యభిచారియు అగ్నిగుండములో పాలు పొందును. దేవుడాలాగున చెప్పెను.

ఇపుడు కాతలిక్కు సంఘము యొక్క బోధను చూడండి. (సంఘము స్త్రీగా పోల్చబడెను) దేవుని వాక్యమును నిరాకరించుటయే దాని బోధ. పోపు అక్షరాలా ఆధునిక అపోల్లోగా యున్నాడు. విగ్రహములకు పూజ చేయుడని జనులను ప్రోత్సహించు చున్నాడు. రోమను సంఘము ఇపుడు జనులకు అబద్ధ ప్రవక్త్రినిగా యున్నది. ఎందుకనగా జనుల యొద్ద నుండి ప్రభువు యొక్క వాక్యమును లాగి వేసికొని యున్నది. తన స్వంత ఆలోచనలను ప్రవేశపెట్టినది. పాపములను క్షమించుటను వారు ప్రవేశపెట్టిరి. దేవుని ఆశీర్వచనములు వారు ఇవ్వసాగిరి. యాజకులు ఎంత వరకు పోయారంటే, తమకు జీవములోనే గాక మరణములోను అధికారమున్నదని వారు నిర్భయముగా చెప్పిరి. పాప క్షమాపణ యున్నదను తమ స్వంత బోధను వారు చెప్పిరి. కాని దానిని వాక్యములో మీరు కనుగొనలేరు. ప్రార్థనలు మరియు మాస్‌లు మరియు డబ్బు వలన పరిహారము పొంది పర లోకమునకు కొనిపోబడుదురని వారు జనులకు చెప్పుచుండిరి. ఆ బోధయు, ఆ క్రమమంతయు తప్పిదముగా వున్నది. దాని మూలమే అబద్ధము. దాని యొక్క పునాది దేవుని ప్రత్యక్షత మీద గాని, దేవుని యొక్క వాక్యములోను గాని వేయబడ లేదు. దాని యొక్క పునాది భ్రమపరచు అసత్యములలో వేయబడి యున్నది. అది కూలిపోవు, కుప్పకూలు ఇసుక పునాదియై యున్నది.

సంఘము, సంస్థలో నుండి శాఖలోనికిని, ఆ తరువాత అబద్ధ బోధలోనికిని పోయినది. ఇది నిజము. దేవుడు తన వాక్యములో యున్నాడని రోమను కాతలిక్కులు నమ్మరు. వారది నమ్మినట్లయితే మారుమనస్సు పొంది దానిని బలపరచవలసి యున్నారు. దేవుడు తన సంఘమందున్నాడని వారందురు. బైబిలును చరిత్ర అని కాతలిక్కు సంఘము చెప్పును. కాని అది తప్పిదము. ఒక్క బాప్తిస్మము విషయము లోనే వారేమి చేసిరో చూడండి. క్రైస్తవ బాప్తిస్మమును వారు ప్రజల నుండి తీసివేసిరి. దానిని వారు బిరుదుల లోనికి మార్చి అన్యత్వముగా చేసిరి. ఒక కాతలిక్కు యాజకునితో నాకు జరిగిన ఒక సంభాషణ అనుభవమును చెప్పెదను వినండి. ఒకసారి నేను బాప్తిస్మమిచ్చిన ఒక బాలిక కాతలిక్కుగా మారిపోయినది. కాబట్టి ఆమెను గూర్చి ఆ యాజకుడు నన్ను కొన్ని సంగతులు అడుగగోరెను. ఆమె ఎటువంటి

బాప్తిస్మము పొందినదని నన్ను అడిగెను. ఆమెకు క్రైస్తవ బాప్తిస్మమిచ్చానని చెప్పాను. నాకు తెలిసినంత వరకు ఒకే ఒక బాప్తిస్మమున్నదని చెప్పాను. ప్రభువైన యేసు క్రీస్తు నామములో ఆమెను ముంచడము ద్వారా బాప్తిస్మమిచ్చానని చెప్పాను. ఒకప్పుడు కాతలిక్కు చర్చి కూడా ఆ విధంగానే చేసెడిదని ఆ యాజకుడు నాతో చెప్పెను. ఆ విధంగా రోమను కాతలిక్కు చర్చి ఎప్పుడు చేసినదని నేనడిగాను. ఎందుకనగా వారి చరిత్రలు నేను చదివాను. కాని అతడు చెప్పినది నాకు ఎక్కడా దొరకలేదు. అది బైబిలులో యున్నదని అతడు చెప్పెను. కాతలిక్కు చర్చిని యేసు స్థాపించెనని చెప్పెను. మొదటి పోపు నిజంగా పేతురేనా అనడిగాను. అతడు అవునని గట్టిగా చెప్పెను. మాసెస్‌ను (ఆరాధన) లాటిన్‌లో చెప్పేవారా అని అడిగాను. ఎందుకనగా అవి సరిగాను, మారనివిగాను ఉండునట్లుగా అలాగే చెప్పదలచిరి. అది నిజమేనని అతడు చెప్పెను. ఆదిలో యున్న దాని నుండి మీరు చాలా దూరముగా తరలి పోయారు గదా అని నేనడిగాను. కాతలిక్కు చర్చి నిజంగా అపోస్తలుల కార్యముల గ్రంధమును నమ్మునా అని నేనతని అడిగాను. నేను ఒక పాతకాలపు కాతలిక్కును అని చెప్పాను. కాతలిక్కు చర్చి యొక్క సంగ్రహమే బైబిలు అని అతడు చెప్పెను. దేవుడు సంఘములోనే వున్నాడని చెప్పాడు. ఆ విషయములో నేను అంగీకరించ లేదు. దేవుడు తన వాక్యమందున్నాడని చెప్పాను. దేవుడు మాత్రమే సత్యవంతుడు. ప్రతి మానవుడు అబద్ధికుడే. ఆ గ్రంధములో నుండి నీవు దేనినీ తీసివేయ రాదు. దానికి నీవేమియూ కలుపరాదు. ఆ విధముగా చేసిన వారికి తెగుళ్ళు ప్రాప్తించునని ఆయన ముందే చెప్పెను. దానికి ఎవరూ ఏదియూ చేర్చరాదు. దాని నుండి ఏదియూ తీసివేయరాదు. అలాగు చేసిన వారికి జీవ గ్రంధములో పాలు లేకుండా పోవును. కాబట్టి వారు ఆ విషయములో జాగ్రత్తగా ఉండవలెను. ప్రకటన 22:18,19.

వాక్యములో యుండుటకు బదులుగా దేవుడు సంఘములో యున్నాడని నమ్ము ఈ రోమను కాతలిక్కు సంఘమును గూర్చి చూపించెదను. 23 వ పోప్ జాన్ వ్రాతలలోని ఈ చిన్న భాగమును మీకు చూపించెదను. ఇది డైరీలో యున్నది. "పోపుగా నేను ఈ మూడు సంవత్సరములు అనుభవము గడించాను. భయము మరియు వణకుతో ఈ సేవను నేను స్వీకరించాను. ప్రభువు యొక్క చిత్తమునకు

పూర్తిగా విధేయుడనయ్యాను. పవిత్రమగు కార్డినలుల యొక్క కాలేజీ విద్య ద్వారా నాకిది సంక్రమించినది. దీనికి వారే సాక్షులుగా యున్నారు. దాని పట్ల నమ్మకముగా యుండి పని చేయవలెనను ఒక సంచలనాత్మక మరియు స్థిరమగు కారణమున్నది. దేవుని యందు పూర్తి నమ్మకమున్నది. దానంతటిలోను వర్తమానమునకు సంబంధించినది యున్నది. భవిష్యత్తుకు సంబంధించినంత వరకూ సంపూర్ణ ప్రశాంతత యున్నదని దేవుడు సంఘము ద్వారా మాట్లాడి ఆయన చిత్తమును బయలుపరచెనని" ఈ పోపు వివరించెను. ఎంత అబద్ధము! దేవుడు తన వాక్యములో ఉన్నాడు. వాక్యము ద్వారా మాట్లాడి ఆయన తన చిత్తమును బయలుపరచెను. మానవుల యొక్క మాటల యందు సంపూర్ణ విశ్వాసము తనకున్నట్లుగాను దానికి అతడు (పోపు) ప్రశాంతముగా లోబడినట్లు చెప్పెను. అది చాలా అందముగా యున్నది. కాని అది సత్యము కాదు. ఏదెను తోటలో మార్చి చెప్పినట్లే ఇది యున్నది.

ఇపుడు మనము ప్రకటన 17 లోని ఈ స్త్రీని చూచెదము. అబద్ధ ప్రపంచము లపై జీవించు చున్న సంఘము ఇది. దేవుని వాక్యము వలన జీవించుట లేదు. 1 వచనములో దేవుడామెను మహా వేశ్యగా పిలచెను. ఎందువలన ఆమె వేశ్య అయినది? ఆమె విగ్రహారాధనలో యున్నది. ఆమె జనులను అందులోనికి ఈడ్చుకొని పోయినది. విగ్రహారాధనకు విరుగుడు ఏమిటి? దేవుని యొక్క వాక్యమే. ఈ స్త్రీ ఒక వేశ్య. ఎందుకనగా ఆమె వాక్యమును విడిచిపెట్టినది. ఆమె విస్తారమగు జలముల మీద కూర్చొని యున్నది. అనగా జన సమూహములని అర్థము. ఇది నిశ్చయముగా అబద్ధ సంఘమై యున్నది. ఎందుకనగా దేవుని సంఘము చిన్నదిగాను – దానిని కనుగొను వారు కొందరై యున్నారు.

దేవుని యొక్క దృష్టిలో ఆమె ఎట్లున్నదో గమనించుడి. ఆమె జనులకు ఎంత అద్భుతముగా కనిపించినా లెక్కకు రాదు. ఆమె ఎంత వేదాంత రూపిణిగా కనిపించినా లెక్కకు రాదు. ఆమె తన జారత్వము వలన అపవిత్ర మద్యమును త్రాగించినది. ఆమె హతసాక్షుల యొక్క రక్తమును త్రాగినది. బయలుకు మోకరించి, పూజించని, జనులను నాశనము చేసి, ప్రవక్తలను, యాజకులను చంపిన యెజెబెలు

వలె యున్నది. కాతలిక్కు చర్చి అక్షరాలా ఆలాగే చేసినది. పోపుల ఆధిపత్యమునకు లోబడని వారిని వారు చంపిరి. మానవ మాటలకు బదులుగా దేవుని వాక్యమును అంగీకరించు వారిని వారు చంపిరి. క్రూరమైన పద్ధతులతో వారిని చంపుట వారికి వాడుక. మారణ కాండను ప్రోత్సహించిన ఈ సంఘము చచ్చినదై యున్నది. కాని ఆ స్థితిని అది ఎరుగదు. దానిలో జీవము లేనందున ఎట్టి సూచనలైనను దానిని వెంబడించలేదు.

# మారుమనస్సు పొందుటకు వ్యవధి.

ప్రకటన 2:21. "మారు మనస్సు పొందుటకు నేను దానికి సమయమిచ్చితిని గాని అది తన జారత్వము విడిచిపెట్టి మారుమనస్సు పొందనొల్లదు." ఈ సంఘము నిజానికి ఆహాబు కంటె చాలా దుర్మార్గమైనదని మీరెరుగుదురా? అతడు కొంత కాలము మారుమనస్సు పొంది దేవుని యెదుట తగ్గించుకొని నడిచెనని మీకు తెలియునా? రోమను కాతలిక్కు చర్చి ఆ విధంగా ఎన్నడునూ చేయలేదు. అది ఎన్నడునూ మారుమనస్సు పొందలేదు. అది మారు మనస్సు పొంద వలెనని సహాయపడిన వారిని మూర్ఖముగా నాశనము చేసినది. అందరినీ అది నాశనము చేసినది. అది చరిత్ర. దేవుడు ప్రతి కాలమునకు ఒక వర్తమానికుని లేపుట మాత్రమే గాక, ఆ వర్తమానికునికి సహాయపడుటకు కొందరు అద్భుతమగు వారిని కూడా ఆయన లేపెను. ఆయన ప్రతి కాలమునకు కొందరు అద్భుతమగు దైవ జనులను లేపెను. సంఘమును తిరిగి దేవుని యొద్దకు తెచ్చుటకు వారు చేయకలిగినదంతయూ చేసిరి. దేవుడు నిశ్చయంగా దానికి అవకాశమిచ్చెను, మారమనస్సు పొందుటకు సహాయము చేసెను. అది ఎన్నడునూ మారుమనస్సు పొందినదా? దాని క్రియలలో ఎక్కడా రుజువు కనిపించదు. ఆమె అప్పుడు, ఇప్పుడు కూడా ఒకే రకంగా యున్నది. అది మత్తురాలయినది. ఆత్మీయ సంగతులలో తనకున్న చలనమును అది పోగొట్టుకొనినది.

ఇప్పుడు అపార్థము చేసికొన వద్దు. పరిశుద్ధులను సంహరించినందుకు రోమను సంఘము మారు మనస్సు పొందినదని మీరు తలంచ వద్దు. ఎందుకనగా అది

ప్రొటస్టెంటు వారితో ఏకమగుటకు ప్రయత్నించు చున్నది. ప్రొటస్టెంటు విశ్వాస ప్రమాణముల వరుస లోనికి తన విశ్వాస ప్రమాణములను తీసికొని వచ్చు చున్నది. అది ఒక్కసారి కూడా పశ్చాత్తాప పడలేదు. మూకుమ్మడిగా హత్యలను చేసినందుకు విచారించను లేదు. ఎన్నడూ చింతించలేదు. ఈ ప్రత్యేక కాలములో అది ఎంత చక్కగాను, మాధుర్యముగాను కనిపించినా గాని అది ఇంకనూ చంపుటకు లేచును. ఎందుకనగా దాని మారుమనస్సు పొందని చెడు హృదయములో హత్య దాగి యున్నది.

## వేశ్యకు ప్రతిగా శిక్ష విధించబడెను

ప్రకటన 2:22–23. "ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించు వారు దాని క్రియల విషయమై మారుమనస్సు పొందితేనే గాని వారిని బహు శ్రమల పాలు-చేతను. దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందు వలన అంతరింద్రియములను, హృదయములను పరీక్షించు వాడను నేనే అని సంఘములన్నియూ తెలిసికొనును. మరియు మీలో ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను."

ఏమిటి? ఈ స్త్రీకి పిల్లలున్నారా? అది వేశ్యయా? అదే నిజమయితే అది తన వేశ్యాగమనము వలన ఈ పిల్లలను కనినది. వాక్యము చెప్పినట్లుగా అది అగ్నితో దహించబడును. ఇది పూర్తిగా నిజము. దాని అంతము అదియే. అగ్నితో దహించబడును. అగ్నిగుండమే దాని యొక్క అంతము. కాని ఒక్క నిమిషము ఆగి ఈ పిల్లలను గూర్చి ఆలోచించుదము. పిల్లలు స్త్రీలలో నుండి వచ్చుదురు. ఈ స్త్రీలో నుండి పిల్లలు వచ్చిరను మాట నిజము. కాని వారును అది చేసిన దానినే చేసిరి. సంస్థలో నుండి బయటకు వచ్చిన సంఘము తిరిగి ఆ సంస్థ లోనికి వెళ్లక ఎక్కడున్నదో ఒక్క దానిని నాకు చూపించండి. ఒక్కటి కూడా లేదు. లూథరనులు బయటకు వచ్చిరి. తిరిగి సంస్థగా మారి పోయిరి. ఈ రోజున వారు ఈ సార్వత్రిక సంఘ ఉద్యమముతో చేతులు కలుపు చున్నారు. మెతడిస్టు వారు బయటకు వచ్చిరి. వారును

మరల సంస్థగా మారిరి. పెంతెకోస్తు వారు బయటకు వచ్చిరి. వారును సంస్థగా మారి పోయిరి. గాని మరియొక నిర్గమనమున్నది. దేవునికి స్తోత్రము. వారు సంస్థగా మారరు. ఎందుకనగా వారికి సత్యము తెలియును. ఆ జనము చివరి దినము యొక్క పెండ్లి కుమార్తెగా యుండును.

ఈ వేశ్యకు పిల్లలు ఉండినట్లు ఇక్కడ చెప్పబడెను. వారు ఎవరు? వారు కుమార్తెలు. అవి సంఘములు. ఆ తల్లి వలెనె యున్నవి. ఇక్కడ ఒక ఆసక్తికరమగు సంగతి యున్నది. యెజెబెలు మరియు ఆహాబులకు ఒక కుమార్తె యుండెను. ఆ కుమార్తె యెహోరామును పెండ్లి చేసికొనెను. అతడు యెహోషాపాతు కుమారుడు. 2 రాజులు 8:16 లో ఇట్లు చెప్పబడినది. "యెహోరాము తన మామ యొక్క త్రోవలలోనే నడిచెను." ఈ పెండ్లి వలన అతడు విగ్రహారాధన లోనికి వెళ్ళెను. దేవునికి భయపడి, దేవుని ఆరాధించు యూదాను ఇతడు విగ్రహారాధన లోనికి తీసికొని వచ్చెను. ఈ కుమార్తె సంఘములన్నియూ ఖచ్చితంగా ఆలాగే చేసినవి. ఆ విషయము మీకు ముందే చెప్పాను. వారు సత్యములోనే ప్రారంభించారు. కాని సంస్థలో పెండ్లి చేసికొనిరి. వాక్యమును విడిచిపెట్టి ఆచారమును వెంబడించిరి. సాంప్రదాయములను వారు వెంబడించిరి. దీనిని ఇపుడు మీకు చెప్పెదను. హెబ్రీ 8:16 ఈలాగు చెప్పబడినది. "మీ పైని నాయకులుగా ఉన్నవారికి మీరు లోబడుడి. వారు మీకు దేవుని వాక్యమును చెప్పుచున్నారు." మనలను పరిపాలించునది వాక్యమే గాని మానవులు కారు. పురుషుడు స్త్రీకి శిరస్సు అయి యున్నాడు. అతడు భర్త గనుక ఆమెను ఏలును. ఆలాగే సంఘము కూడా స్త్రీ అయి యున్నది. ఆమెను ఏలునది వాక్యము. యేసే వాక్యమై యున్నాడు. ఆమె వాక్యమును నిరాకరించిన యెడల, మరే ఇతర నాయకత్వమును అంగీకరించినా గాని ఆమె వ్యభిచారిణి యగును. ఆచారములు మరియు సంప్రదాయముల కొరకు వాక్యమును విడిచిపెట్టని ఒక్క సంఘమును మీరు చూపించండి. వారందరూ వేశ్యలే – తల్లి వలెనె కుమార్తెలున్నారు.

వేశ్యకును ఆమె యొక్క పిల్లలకును శిక్ష ఏమిటి? అది రెండింతలుగా ఉండబోవు చున్నది. మొదటిగా ఆయన చెప్పినది వినండి. "దానిని నేను మంచము

పట్టించెదను." 22 వచనము చివరి భాగము ప్రకారము అది శ్రమల పడక. లేదా మహా శ్రమల కాలము. మత్తయి 25:1–13 లో యేసు చెప్పినది అక్షరాలా అదే. పదిమంది కన్యకలుండిరి. అయిదుగురు బుద్ధి గలవారు, అయిదుగురు బుద్ధి లేని వారు. అయిదుగురు బుద్ధి గల వారికి నూనె యున్నది. (పరిశుద్ధాత్మ) కాని మిగిలిన అయిదుగురికి నూనె లేదు. "ఇదిగో పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడు" అను కేక వినబడుసరికి బుద్ధిలేని అయిదుగురు నూనె కొరకు వెదకుచూ పరుగెత్తవలసి వచ్చినది. ఆ సమయములో అయిదుగురు బుద్ధి గలవారు పెండ్లి విందునకు వెళ్ళి పోయిరి. వెలుపల మిగిలి పోయిన వారు అయిదుగురు ఆ మహాశ్రమల కాలము లోనికి వెళ్ళిపోయిరి. రాకడలో ఎత్తబడకుండా మిగిలిపోయిన వారికందరికి అదే సంభవించును. వేశ్యకు దాని కుమార్తెలకు అదే జరుగును. రెండవదిగా ఆయన చెప్పినది వినండి. ఆయన వారిని మరణమునకు గురి చేయును. చంపెదను అని అక్షరాలా వ్రాయబడి యున్నది. ఇది చాలా వింతగా యున్నది కదా? మనము ఒకనికి ఉరిశిక్ష ద్వారానో లేక కరెంటు ద్వారానో లేదో మరో విధానములోనో మరణ శిక్ష వేయుదుము. కాని ఇక్కడ మరణము ద్వారానే మరణము కలుగచేయునని చెప్పబడినది. వారి మరణమునకు కారణము మరణమే. దీనిని మీరు తేటగా చూడవలెనని కోరుచున్నాను. యెజెబెలు కుమార్తె యూదా ఇంటి వారిని పెండ్లి చేసికొని తద్వారా విగ్రహారాధనను తీసికొని వచ్చుటను దృష్టాంతముగా చూచాము. అందువలన దేవుడు యూదాకు మరణము కలుగజేసెను. బిలాము చేసినది కూడా అదే. ఆలాగే ఇక్కడ యెజెబెలు తన అన్యత్వముతో యున్నది. అక్కడ యూదా చక్కగా ఆరాధన చేయుచూ వాక్య ప్రకారముగా జీవించు చున్నది. యెజెబెలు తన కుమార్తెను యోహోరాము కిచ్చి పెండ్లి చేసినది. అది జరిగిన నిమిషములోనే యెహోరాము తన ప్రజలనందరినీ విగ్రహారాధన చేయునట్లు ప్రేరేపించెను. ఆ పెండ్లి జరిగిన నిమిషమందే యూదా మరణించినది. ఆత్మ సంబంధమగు మరణము ప్రవేశించినది. రోమ్ యొక్క మొదటి సంఘము సంస్థగా మారిన నిమిషములోనే అది చనిపోయినది. లూథరు వారు సంఘము నుండి సంస్థగా మారిన వెంటనే చనిపోయిరి. చివరగా పెంతెకోస్తు వారు వచ్చిరి. వారును సంస్థగా మారిరి. ఆత్మ

తప్పుకొన్నది. అయినా వారు దీనిని నమ్మరు. కాని ఆయన అక్కడ లేడు. ఆ పెండ్లి వలన మరణము వచ్చెను. ఆ తరువాత దేవత్వము యొక్క ఏకత్వపు వెలుగు వచ్చెను. వారు సంస్థగా మారి వారు కూడా చనిపోయిరి. 1933 లో ఒహాయో నది యొద్ద దేవుని యొక్క అగ్ని దిగి వచ్చినది. ప్రపంచమును ఒక స్వస్థతా ఉజ్జీవముతో ఊడ్చి వేసినది. ఆ ఉజ్జీవము ఏ సంస్థ ద్వారాను రాలేదు. పెంతెకోస్తు గుంపులలో నుండి దేవుడు వెలుపటకు వెళ్ళి యున్నాడు. సంస్థలకు వెలుపట వున్నాడు. భవిష్యత్తులో కూడా ఆయన సంస్థకు వెలుపటనే ఉండగోరుచున్నాడు. చచ్చిన వారి ద్వారా దేవుడు తన కార్యములను చేయజాలడు. సజీవముగా నున్న సభ్యుల ద్వారానే ఆయన తన కార్యములను చేయగలడు. ఆ సజీవులగు సభ్యులు బబులోనుకు వెలుపట ఉన్నారు.

"మరణము" లేక "సంస్థ" వచ్చినందున సంఘము చనిపోయినదని మీరు చూచితిరి, ఇంకను తేటగా చెప్పవలెనన్న, ఇంతకు ముందు జీవము ఏలిన స్థానమందు మరణము నివాసము చేయసాగినది. ఆదిలో హవ్వ మూలముగా మానవ జాతి యావత్తుకు మరణము సంప్రాప్తించినది. ఆ విధముగానే ఇపుడు సంస్థ ద్వారా మరణము వచ్చినది. ఎందుకనగా సంస్థ అనునది రెండింతలు చెడిపోయిన వారి మూలముగా జన్మించినది. అవి నీకొలాయితి బోధ మరియు బిలాము బోధ. యెజెబెలు అను ప్రవక్త్రిని ద్వారా వెల్లడి అయినది. వారు చేసిన భయంకరమగు కార్యమును బట్టి అవ్వ కూడా సమస్త సృష్టితో పాటు మండి పోవలసినది. కాని ఆదాము మధ్య నిలచెను. వెంటనే తన యొద్దకు ఆమెను చేర్చుకొని నందున ఆమె రక్షింపబడినది. కాని ఈ సాతానీయ మతము యుగము లన్నింటను చొచ్చినపుడు దానికి మధ్య నిలబడు వారెవరూ లేకపోయిరి. అది తన మోసగానితో కూడా దహించ బడును. ఎందుకనగా మహావేశ్య. దాని కుమార్తెలు, అంత్యక్రీస్తు, మరియు సాతాను అగ్ని గుండములో పాలు పొందుదురు.

ఇక్కడ నేను నా హద్దును దాటిపోవు చున్నాను. దీనిని నేను చివరి కాలపు వర్తమానము కొరకు దాయవలసి యున్నాను. కాని ఇపుడు దానిని చెప్పవలసిన అవసరత కనబడి యున్నది. ఎందుకనగా ఇది తేటగా సంస్థను గూర్చి బయలుపరచు

చున్నది. దాని వలన ఏమి జరుగునో చెప్పుచున్నదని, మిమ్ము‌ను నేను హెచ్చరించగోరు చున్నాను. ప్రకటన 13:1–18. “మరియు పది కొమ్ములును, ఏడు తలలును గల యొక క్రూర మృగము సముద్రములో నుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ముల మీద పది కిరీటములును దాని తలలు మీద దేవదూషణకరమైన పేర్లును ఉండెను. నేను చూచిన ఆ మృగము చిరుతపులిని పోలి యుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి. దాని నోరు సింహపు నోరు వంటిది. దానికి ఆ ఘట సర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. దాని తలలలో ఒక దానికి చావు దెబ్బ తగిలినట్టుండెను. అయితే ఆ చావు దెబ్బ మానిపోయెను. గనుక భూజనులందరూ మృగము వెంట వెళ్ళుచూ ఆశ్చర్యపడు చుండిరి. ఆ మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘట స్పరమునకు నమస్కారము చేసిరి. మరియు వారు ఈ మృగముతో సాటి ఎవడు? దానితో యుద్ధము చేయగల వాడెవడు? అని చెప్పుకొనుచూ ఆ మృగమునకు నమస్కారము చేసిరి. డబంపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యబడెను. మరియు నలుబది రెండు నెలలు తన కార్యము జరుప అధికారము దానికి ఏర్పాటాయెను. గనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోక నివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను. మరియు పరిశుద్ధులతో యుద్ధము చేయును వారిని జయింపను దానికి అధికారము ఇయ్యబడెను. ప్రతి వంశము మీదను ప్రతి ప్రజ మీదను ఆ యా భాషలు మాటలాడు వారి మీదను ప్రతి జనము మీదను అధికారము దానికియ్యబడెను. భూనివాసులందరును అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడి యున్న గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడ లేదో వారు ఆ మృగమునకు నమస్కారము చేయుదురు. ఎవడైనను చెవి గలవాడయితే వినును గాక. ఎవడైనను చెరపట్టవలెనని ఉన్న యెడల వాడు చెరలోనికి పోవును. ఎవడైనను ఖడ్గము చేత చంపిన యెడల వాడు ఖడ్గము చేత చంపబడ వలెను. ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును, విశ్వాసమును కనబడును. మరియు భూమిలో నుండి మరియొక క్రూర మృగము పైకి వచ్చుట చూచితిని. గొర్రెపిల్ల కొమ్ము వంటి రెండు

కొమ్ములు దానికుండెను. అది ఘట స్వరము వలె మాటలాడు చుండెను. అది ఆ మొదటి క్రూర మృగమునకున్న అధికారపు చేష్టలన్నియూ దాని యెదుట చేయు చున్నది. మరియు చావు దెబ్బ తగిలి బాగుపడి యున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించు వారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది. అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల యెదుట అగ్ని దిగి వచ్చునట్లుగా గొప్ప సూచనలు చేయుచున్నది. కత్తి దెబ్బ తినియు బ్రదికిన ఈ క్రూర మృగమునకు ప్రతిమలు చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచూ ఆ మృగము ఎదుట చేయుటకు తనకీయబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చు చున్నది. మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారిని హతము చేయునట్లును ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను. కాగా కొద్దివారు గాని, గొప్పవారు గాని, ధనికులు గాని, దరిద్రులు గాని, స్వతంత్రులు గాని, దాసులు గాని అందరును తమ కుడి చేతి మీద నైనను, తమ నొసటి యందైనను ముద్ర వేయించుకొనునట్లును ఆ ముద్ర అనగా ఆ మృగము పేరైనను, దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప క్రయ విక్రయములు చేయుటకు మరి ఎవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతము చేయుచున్నది. బుద్ధి గలవాడు మృగము యొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము. అది ఒక మనుష్యుని సంఖ్యయే. ఆ సంఖ్య అరువందల అరువది యారు. ఇందులో జ్ఞానము గలదు."

ఈ అధ్యాయము రోమను కాతలిక్కు చర్చి యొక్క అధికారమును చూపించు సంస్థ ద్వారా అది ఏమి చేయునో చూపించు చున్నది. ఇది కారు ద్రాక్షావల్లి అని గుర్తుంచుకొనండి. ప్రభువు యొక్క పేరును అది పెట్టుకొన వచ్చును, గాని అది అబద్ధముగానే ఆ విధముగా చేయుచున్నది. దాని యొక్క శిరస్సు ప్రభువు కాదు గాని సాతాను. చివరకు అది మృగముతో పూర్తిగా ఏకమై కలిసి పోవును. వేశ్య ఎర్రని మృగము మీద కూర్చొని, ప్రత్యేకముగా తన శక్తిని బలవంతమునకు దేవుడు (సాతాను) గా చూపించు చున్నదే గాని మన ప్రభువైన యేసు క్రీస్తును కాదు.

17 వచనము చూడండి. భూమి మీద వర్తకమునంతటిని తన అధీనము లోనికి తెచ్చుకొనునని ఖండితముగా చెప్పబడినది. దాని సెలవు లేకుండా ఏ మనిషియు కొనజాలడు మరియు అమ్మజాలడు. ఇది ప్రకటన 18:9–17 లో యున్నది. అది రాజులతోను, ప్రధానులతోను, వర్తకులతోను, రోమ్‌తో సంబంధముండి వాణిజ్యము జరుపుచున్న వారందరితోను జోక్యము కలిగి యుండును.

ప్రకటన 13:14 లో ఈ మృగమును గూర్చి చూడగలము. దాని కొరకు నిర్మించబడిన "ప్రతిమ" ద్వారా అది తన ప్రభావమును వ్యాప్తి చేయును. తయారు చేయబడిన ఆ "ప్రతిమ" ఏదనగా ప్రపంచ వ్యాపిత సార్వత్రిక ఆలోచనా సభ, (W.C.C) సంస్థాగత సంఘములన్నియూ అందులో కలిసిపోవును. వారందరూ రోమను కాతలిక్కు సంఘముతో చేరి పోవుదురు. (ఇప్పుడే అది జరుగుచున్నది) కమ్యూనిజం యొక్క అధికారమును ఆపుటకు ఈ శక్తి ఏకమవుట సాధ్యమే. నెబుకద్నెజరు లేచినట్లుగా కమ్యూనిజం లేచినది. వేశ్య యొక్క దేహమును కాల్చును. రోమును జయించి నాశనము చేయుదురు. గమనించండి. రోమీయుల సంఘము ఎచ్చటికి వెళ్ళినా గాని అక్కడికి కమ్యూనిజం వెళ్ళినది. అది ఆ రీతిగానే ఉండవలసి యున్నది. మిమ్మును ఇపుడే హెచ్చరించు చున్నాను. కమ్యూనిజం మాత్రమే మీ శత్రువని మీరు తలంచ వద్దు. కాదు. కాతలిక్కు చర్చి అంతకంటె గొప్ప శత్రువు.

ఇపుడు మనము ప్రకటన 13:1–4 వరకు చదివి, దీనిని ప్రకటన 12:1–5 మరియు 13:1–4 తో పోల్చుదము. "మరియు పది కొమ్ములును ఏడు తలలును గల యొక క్రూర మృగము సముద్రములో నుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ముల మీద పది కిరీటములును దాని తలల మీద దేవదూషణకరమైన పేళ్ళును ఉండెను. నేను చూచిన ఆ మృగము చిరుత పులిని పోలి యుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి. దాని నోరు సింహపు నోరు వంటిది. దానికి ఆ ఘట సర్పము తన బలమును తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను. దాని తలలలో ఒక దానికి చావు దెబ్బ తగిలినట్టుండెను. అయితే ఆ చావు దెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు మృగము వెంట వెళ్ళుచు ఆశ్చర్యపడు చుండిరి. ఆ మృగమునకు అధికారమిచ్చినందున వారు ఘట సర్పమునకు నమస్కారము చేసిరి. మరియు వారు – ఈ మృగముతో సాటి యెవడు? దానితో యుద్ధము చేయగల వాడెవడు? అని చెప్పుకొనుచు ఆ మృగము

నకు నమస్కారము చేసిరి.'' ప్రకటన 12:1–5. ''అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన ఒక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును శిరస్సు మీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను. ఆమె గర్భిణియై ప్రసవవేదన పడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను. అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో ఎఱ్ఱని మహా ఘట సర్పము. దానికి ఏడు తలలును పది కొమ్ములును ఉండెను. దాని తలల మీద ఏడు కిరీటము లుండెను. దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననై యున్న ఆ స్త్రీని కనగానే ఆమె శిశువును మ్రింగి వేయవలెనని ఆ ఘట సర్పము స్త్రీ యెదుట నిలుచుండెను. సమస్త జనములను ఇనుప దండముతో ఏలనై యున్న ఒక మగ శిశువును ఆమెకనగా, ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను.'' సాతాను మరియు వాని యొక్క సాతానీయ మతము రెండును ఈ మృగములలో యున్నవి. ప్రకటన 14 లో చావు దెబ్బతిని మరల బ్రదికిన క్రూర మృగమును చూచాము. అది రాచరికపు అన్యరోమ్. అది ఊచ కోతకు గురియై పతనమయినది. అందు వలన తాత్కాలికముగా దాని యొక్క శక్తిని కోల్పోయినది. కాని పోపుల రోమ్‌లో అది మరల తన బలమును పుంజుకొనినది. దానిని మీరు చూచారా? అందరినీ అణగద్రొక్కి పరిపాలించిన దేశము అన్నిటి కంటె బలమగు దేశముగా తయారయినది. కాని చివరకు చావు దెబ్బ తినినది. శారీరకంగా దాని యొక్క శక్తి పోయినది. సైన్యముల ద్వారా వశపరచుకొను శక్తి పోయినది. కాని కాన్‌స్టాంటయిన్ ఆధ్వర్యములో అది మరల జీవమును పుంజుకొనినది. పోపుల రోమ్ సర్వ ప్రపంచమును గుప్పెట లోనికి తెచ్చుకొని యున్నది. దాని యొక్క శక్తి తిరుగు లేనిది. అది రాజులను, వర్తకులను ఉపయోగించుకొనును. దాని యొక్క మరణకరమగు మత మరియు ఆర్థిక బలముతో ఈ ప్రస్తుత యుగపు దేవతగా పరిపాలన చేయుచున్నది. అది ఘట సర్పముగా కూడా యున్నది. మగ శిశువును మ్రింగ వలెనని కనిపెట్టి యున్నది. హేరోదు మన ప్రభువగు యేసును చంపవలెనని ప్రయత్నము చేసి విఫలుడయ్యెను. ఆ తరువాత రోమను సైనికుల ద్వారా యేసు సిలువ వేయబడెను. కాని ఇపుడాయన సింహాసనము మీద యున్నాడు.

ఇంతవరకు నేను చెప్పిన దానితో పాటుగా ఇది కూడా చెప్ప వలెను. దానియేలు యొక్క దర్శనమును గుర్తు చేసికొనండి. ప్రతిమలోని చివరి భాగము అనగా కడపటి ప్రపంచ రాజ్యము యొక్క శక్తి పాదములలో యున్నది. అది మట్టి మరియు ఇనుము. ఇనుము ఆ రోమను సామ్రాజ్యము. కాని ఇపుడది గట్టి ఇనుముగా లేదు. అందులో మట్టి కలిసి యున్నది. అయినా గాని అది ఇంకా నిలచి యున్నది. ప్రపంచ వ్యవహారములను నడిపించు చున్నది. ప్రజాస్వామ్య రాజ్యము లున్నవి. చాలా నియంతృత్వపాలనలు ఉన్నవి. రోమీయుల సంఘము ప్రతి దేశము లోను యున్నది. అది అన్నింటిలోను కలిసిపోయి యున్నది.

ఇనుము మరియు మట్టిని గూర్చి నేను చెప్పవలెను. ఐక్య రాజ్య సమితి బల్ల మీద కృశేవ్ తన కాలి జోడుతో బల్లను కొట్టి చెప్పిన విషయము గుర్తుచేసి కొనండి. అక్కడ అయిదు తూర్పు దేశములు మరియు పశ్చిమ దేశములు యున్నవి. తూర్పు దేశముల పక్షముగా కృశ్చేవ్ మాట్లాడెను. పశ్చిమ దేశముల పక్షముగా ప్రెసిడెంటు ఐసెన్ హెూవర్ మాట్లాడెను. రష్యా భాషలో కృశ్చేవ్ అనగా మట్టి. ఐసెన్ హెూవర్ అనగా ఇనుము. వారిద్దరు ప్రపంచములోని ప్రధాన నాయకులు. వారిద్దరు ఆ పెద్ద పాదములుగా యున్నారు. మట్టి, ఇనుము ప్రక్క ప్రక్కనే యున్నవి. మనము అన్నింటి యొక్క అంతములోను ఉన్నాము.

4 వచనములో ఈ ప్రశ్న యున్నది. "ఈ మృగముతో యుద్ధము చేయు వాడెవడు?" ప్రస్తుత్తము ప్రపంచములో కొన్ని గొప్ప పేర్లున్నవి. కొన్ని బలమగు దేశము లున్నవి. కాని ఇపుడు రోమ్ కేక వినబడు చున్నది. పోపు ఇపుడు నాయకత్వపు సింహాసన మధిష్టించి యున్నాడు. అతని యొక్క శక్తి హెచ్చనై యున్నది. అతనికి వ్యతిరేకముగా ఎవరును యుద్ధము చేయలేరు.

6 వచనము. "అతడు దేవదూషణ చేయ మొదలుపెట్టెను." దేవుని బోధకు బదులుగా మానవుల యొక్క పద్ధతులను బోధించుట. అహంకారులు, గర్వాంధులు, సుఖమును ప్రేమించు వారు, పైకి భక్తి కలిగి యుండియు దాని శక్తిని ఆశ్రయించని వారు, అతడు దేవుని నామమును దూషించెను – ఆ నామమును బిరుదుల క్రింద మార్చెను. నామమును నిరాకరించెను.

7 వచనము. పరిశుద్ధులతో యుద్ధము చేయుటకు వాడు మొదలు పెట్టెను. హింస – నిజ విశ్వాసికి మరణము. ప్రభువు యొక్క నామములో యున్న వారందరికి హింస. దేవుని నామమును దూషించెను. రష్యాలో కూడా అదే జరుగు చున్నది. ఎందుకనగా అక్కడ కాతలిక్కు మతము ఆలాగు ప్రవర్తించెను.

8 వచనము. భూనివాసులందరును వానిని ఆరాధించుదురు. (జగదుత్పత్తి మొదలుకొని, వధింపబడిన గొర్రెపిల్ల యొక్క జీవ గ్రంధములో ఎవరి పేర్లయితే వ్రాయబడలేదో వారందరూ).

గొర్రెలు వానిని ఆరాధించనందుకు దేవునికి వందనములు చెల్లించ వలెను. ఏర్పరచబడిన వారు తప్ప ప్రతి ఒక్కరును మోసపుచ్చబడుదురు. కాని వారు మాత్రము మోసపుచ్చబడరు. ఎందకనగా వారు గొర్రెల కాపరి యొక్క స్వరము విందురు. ఆయనను వారు వెంబడించుదురు.

ఇపుడు దీనిని చూడండి. మేము దీనిని మీకు చూపించ ప్రయత్నించు చున్నాము. ఈ మరణ బీజము మొదటి కాలములోనే ప్రారంభమయినది – ఈ సంస్థ యొక్క బీజము చివరకు వృక్షముగా ఎదిగినది. ప్రతి అపవిత్ర పక్షికిని అది ఉనికి పట్టు అయినది. జీవ ప్రధాతనని అది చెప్పుకొనుచున్నది గాని నిజానికి అది మరణ దాత. దాని యొక్క ఫలము మరణము. దానిలో పాలు పొందువారు చనిపోయిన వారే. ఈ బలమగు ప్రపంచ సంఘ క్రమము, లోకమును మోసము చేసినది. దాని యందు శారీరక మరియు ఆత్మీయ రక్షణ యున్నదను మాట అబద్ధము. జన సమూహములను మోసము చేసి నాశనము చేయుచున్నది. అది మరణ సాదృశ్యముగా ఉండుట మాత్రమే కాదు గాని ఈ చచ్చిన జీవి ఇతరులను చంపుచున్నది. అదియే అగ్ని గుండము. దానిలో నిలచి యుండిన మనుష్యులకు ఎటువంటి అంతము వచ్చునో చూడండి. “బయటకు రండి. మీరెందుకు చని పోవలెను?”

# "చివరి హెచ్చరిక"

ప్రకటన 2:23 "దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందువలన అంతరింద్రియములను, హృదయములను పరీక్షించు వాడను. నేనే అని సంఘము లన్నియు తెలిసికొనును. మరియు మీలో ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫల మిచ్చెదను."

దేవుడు ఎప్పటికిని మారని హృదయములను చూచును. అది మారనే మారదు. అన్ని కాలముల యందును రెండు తెగల వారు, దేవుని ప్రత్యక్షతను గురించియు, దేవునితో వారి సహవాసమును గురించియు చెప్పుకొనుచున్నారు. II తిమోతి 2:19. "దేవుని యొక్క స్థిరమైన పునాది నిలకడగా వున్నది – "ప్రభువు తన వారిని యెరుగును" అనునది "ప్రభువు అంతరింద్రియములను పరీక్షించు వాడు." "పరీక్షించు" అను పదమునకు "వెంటాడు" "అనుసరించు" అని అర్థము. దేవుడు మన తలంపులను వెంటాడును. (కళ్లెము పట్టును) మన హృదయములో ఉన్న దానిని ఆయన ఎరుగును. మన క్రియలు ఏ విధముగా రూపము చెందుచున్నావో, వాటిలో ఉన్నదేదో ఆయనకు తెలియును. హృదయము నుండి నీతియు, అవినీతియు వెలువడును. మన కదలికలు, కారణములు, ఉద్దేశములు అన్నింటిని ఆయన గమనించుట ద్వారా ఆయనకు తెలియును. దేవుడు మనకు జీవమిచ్చినందున, న్యాయ తీర్పులో మన జీవితములో మాట్లడిన ప్రతి మాటయు లెక్కకు తేబడును. కారు ద్రాక్షకు ఎలాంటి దేవుని భయము లేనందున పూర్తిగా వారు దానికి చెల్లించవలసి యున్నది. ఆయన "నామము" ను ఎవరు పెట్టుకొనెదరో వారందరు పరిశుద్ధులగునట్లు జీవించుడి.

మనుష్యులను బుద్ధిహీనులుగా చేయగలము గాని దేవుని బుద్ధిహీనము చేయలేము. ఆమేన్.

S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*

*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260